# డివిజన్ స్థాయి ప్రజావాణిలో 3 దరఖాస్తుల స్వీకరణ

• ఆర్ డి ఓ: ఆర్ ప్రభాకర్.



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 28/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి రెవిన్యూ డివి జనల్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణిలో ప్రజల నుం చి మూడు దరఖాస్తులుఅందినట్లు ఆర్డిఓ ఆర్ ప్రభాకర్ తెలిపారు. డివిజన్ స్థా యిలోనే ప్రజల సమస్యల దరఖాస్తులను అధికారులు స్వీకరించి, వాటిని సం బంధిత శాఖల ద్వారా సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డి ఓ తెలిపారు. మొత్తం3 ఫిర్యాదులు అందగా వాటిలో నీటిపారుదల శాఖకు సంబంధించినది 0శ్రీ, సివిల్ సప్లై కు సంబంధించినది 01, మునిసిపల్ శాఖకు సంబంధించిన ఒక ఫిర్యాదు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖ లకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఐదుగురు ఎస్ఐల బదిలీలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు సబ్ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ జోన్-1 కాళేశ్వరం డీఐజీ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా కారణాలతో చేపట్టిన ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.బదిలీల్లో భాగంగా రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జి. హరిశేఖర్‌ను రామగుండం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా నియమించారు. రామగుండం ఎస్‌హెచ్ఓగా పనిచేస్తున్న జి. సంధ్యారాణిని రామగుండం కమిషనరేట్‌లోని వీఆర్‌కు బదిలీ చేశారు.ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ టి. ఉదయ్ కిరణ్‌ను అంతర్గాం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా, అంతర్గాం ఎస్‌హెచ్ఓ బి. వెంకటస్వామిని ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు. వీరిద్దరి మధ్య పరస్పర బదిలీ జరిగింది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎస్‌బీలో పనిచేస్తున్న కె. శ్రీనివాస్‌ను గోదావరిఖని-1 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ-3గా రామగుండం కమిషనరేట్‌కు బదిలీ చేశారు.

బదిలీలకు సంబంధించి రామగుండం పోలీస్ కమిషనర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ తగిన చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని డీఐజీ కార్యాలయం ఆదేశించింది.

## భవన నిర్మాణ కార్మికుల జిల్లా సమావేశాన్ని విజయ వంతం చేయాలి




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం ఈ నెల 29వ తేదీ మంగళవారం కామా రెడ్డి పట్టణంలోని సెంట్రింగ్ ఆఫీసులో భవన నిర్మాణ కార్మికుల జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ తెలిపారు.ఈ స మావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కమల ఐలన్న ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, విలువైన సూచనలు, సలహాలపై చర్చించి, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం భవిష్యత్తులో చేప ట్టాల్సిన కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తె లిపారు.తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, కార్పెం టర్లు, పెయింటర్లు, వెల్డర్లు, సెంట్రింగ్ వర్కర్లు, టైల్స్ మేస్త్రీ లు సహా 13 రంగాలకు చెందిన కార్మికులు, గ్రామ, మం డల స్థాయి కార్మిక నాయకులు, అధ్యక్షులు పెద్ద సంఖ్య లో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కా మారెడ్డి జిల్లా కార్యదర్శి అబ్దుల్ రజాక్ విజ్ఞప్తి చేశారు.

## పదవీ విరమణ పొందనున్న డిఎల్ పిఓ సురేందర్‌కు ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:

పదవీ విరమణ పొందనున్న ఎల్లారెడ్డి డివిజన్ పంచా యతీ అధికారి సురేందర్ ను ఆర్డిఓ కార్యాలయంలో సో మవారం ఆర్డిఓ ఆర్. ప్రభాకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ సే వలో అందించిన విశిష్టమైన సేవలను,విధినిర్వహణలో చూపిన అంకితభావాన్ని, సహోద్యోగులతో కలసి పనిచే సిన తీరును, సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవలో పనిచేసి ప్ర జలతో పాటు శాఖకు అందించిన సేవలను కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమా ర్, మండల విద్యాధికారి రాజులు, ఆర్డిఓ కార్యాలయ సి బ్బందితో పాటు ఇతర డివిజన్ అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కోసం నాలుగు నెలల నిరీక్షణ






- 20 ఏళ్ల అనుభవం ఉన్నా కార్డు కోసం ఎదురుచూపులే..
- అక్రిడిటేషన్ లేక సంక్షేమ ప్రయోజనాలకు దూరం..
- కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన..
- సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 28 / అక్షరం న్యూస్ -:

ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సమస్యే నెలల తరబడి పరిష్కారానికి నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని నాలుగు నెలలు గడుస్తున్నా కార్డులు అందకపోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. జిల్లాలో అనేక సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తులు సమర్పించి నెలలు గడుస్తున్నా ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా రెండు దశాబ్దాలుగా వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులు సైతం అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడంపై ఆందోళన వ్యక్తమైంది.

### కార్డు లేక ప్రయోజనాలకు దూరం..

అక్రిడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని, దాని ఆధారంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అందాల్సిన పలు సంక్షేమ ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ఆందోళనకారులు తెలిపారు. కార్డుల జారీ ఆలస్యం కారణంగా హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ సదుపాయాలను పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ తమ వృత్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల దరఖాస్తుల విషయంలో నెలల తరబడి జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. అర్హత కలిగిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి, పెండింగ్ ప్రక్రియను పూర్తి చేసి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు..

ధర్నా అనంతరం జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ స్పందిస్తూ సంబంధిత సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులను పిలిపించి అక్రిడిటేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్డుల మంజూరుకు సంబంధించి అనుమతులు రావాల్సి ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిసింది. దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో నెలల తరబడి కొనసాగుతున్న అక్రిడిటేషన్ సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి సారించడంతో త్వరలోనే పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టులు వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టులు మొగిలిపాక మురళీకృష్ణ, చింతల చిరంజీవి, కొండ జంపన్న, ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో టియుడబ్ల్యూజేయు యూనియన్ నుండి ఎలక్ట్రానిక్ మీడియా 10 టీవీ నాగచంద్ర, కోలా కుమార్తో పాటు పలువురు సీనియర్ పాత్రికేయులు సంఘీభావం తెలిపారు.

# పాఠశాల, ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్

- విద్యార్థులకు నాణ్యమైన బోధన, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం/ చుంచుపల్లి / సెప్టెంబర్ 28 / అక్షరం న్యూస్ -:

చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యా ప్రమాణాలు, పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, ల్యాబొరేటరీ సేవలను పరిశీలించారు.

ముందుగా చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల ఆవరణను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి విధులకు హాజరైన, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికలో నమోదైన వివరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఆయా తరగతి గదుల్లో అందుబాటులో ఉన్నారా లేదా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు.

వివిధ తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న బోధన, వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. పదో తరగతి తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకు సరైన సమాధానం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు నిరంతరం పాఠ్యాంశాలను బోధించాలని, తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, గత విద్యా ఫలితాలు, ప్రస్తుత విద్యా ప్రగతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై అదనపు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, వైద్యాధికారితో మాట్లాడి కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, రోజువారీగా వచ్చే ఓపీ రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుంచి 60 మంది వరకు ఓపీకి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, మందుల పంపిణీ తదితర వివరాలను తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ మందుల నిల్వలను తనిఖీ చేశారు. అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిల్వ చేయాలని, మందుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. గడువు ముగిసిన మందులను గుర్తించి నిబంధనల ప్రకారం వెంటనే తొలగించాలని ఆదేశించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టికను కూడా కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని, ప్రతి ఒక్కరూ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ల్యాబొరేటరీని పరిశీలించిన కలెక్టర్ ల్యాబ్ టెక్నీషియన్‌తో మాట్లాడి రోగులకు నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని, డెంగ్యూ నిర్ధారణ కిట్ల కోసం ఇప్పటికే ఇండెంట్ పెట్టినట్లు సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవసరమైన పరీక్షా కిట్లు, మందులు ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ నాగరాజు, ఎంఈఓ నీరజ, పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి, నర్సులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్: లింగంపేట మండల కేంద్రంలోని మైనారిటీ జూ నియర్ కళాశాలలో సోమవారం ఎంవర్సిటీ కాలేజ్ ఆఫ్ హెల్త్ సైన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలోభాగం గా విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కా పాడేందుకు సిపిఆర్ ప్రాముఖ్యతను వివరించారు.సి పి ఆర్ శిక్షణ మానికిన్ ద్వారా ఛాతీపై ఒత్తిడి చేయడం, అ త్యవసర వైద్య సహాయం కోరడం వంటి ప్రాథమిక విధా నాలను ప్రదర్శించారు.అనంతరం ఆరోగ్యశాస్త్రాల్లో ఉన్న వివిధ కోర్సులు, విద్యా, ఉద్యోగ అవకాశాలపై కెరీర్ గైడె న్స్ అందించారు.హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు, వాటి అవకాశాలను విద్యార్థులకు వివరించా రు.ఈ కార్యక్రమంలో ఎంవర్సిటీ బృందం,కళాశాల ప్రిన్సి పల్ మధుసూదన్ రావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.

# ప్రకృతి, మానవత్వాన్ని ప్రశ్నించిన హిందీ కవిత

**• 'అంధా బనా ఇన్సాన్ రే" కవితకు రచయిత గాయక్‌వాడ్ సంభాజీ**



మద్నూర్ / సెప్టెంబర్ 28 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )

ప్రకృతి అంతటా దైవత్వం, జీవం నిండి ఉన్నప్పటికీ మనిషి మాత్రం స్వార్థం, మోసం, రాజకీయ ప్రయోజనాల వెంట పరిగెత్తుతూ మానవత్వాన్ని మరిచిపోతున్నాడనే సందేశాన్ని అందిస్తూ "అంధా బనా ఇన్సాన్ రే" అనే అర్థవంతమైన హిందీ కవితను రచించారు గాయక్‌వాడ్ సంభాజీ, జూనియర్ లెక్చరర్, గాంధారి.కవితలో ప్రకృతి, మానవ జీవనం, సమాజంలోని పరిస్థితులను చక్కగా ప్రస్తావించారు. "తూ మౌజూద్ హై దునియా మే, ఫిర్ క్యోం అంధా బనా ఇన్సాన్ రే" అంటూ మనిషి చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను, జీవన విలువలను గుర్తించకుండా ఎందుకు అంధుడిలా ప్రవర్తిస్తున్నాడని ప్రశ్నించారు.పూలలో పరిమళం, నదుల్లో నీరు, పర్వతాలు, గాలి, భూమి అన్నీ జీవనానికి ఆధారమని చెబుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని కవిత ద్వారా తెలియజేశారు. అలాగే రాజకీయాల్లో స్వార్థం, అబద్ధపు హామీలు, నిజాన్ని పదేపదే తిరస్కరించే పరిస్థితులపై కూడా కవి తనదైన శైలిలో ప్రశ్నలు సంధించారు.సామాజిక స్పృహ, ప్రకృతి ప్రేమ, మానవ విలువలను మేళవించిన ఈ కవిత పాఠకులను ఆలోచింపజేసేలా ఉంది. శిక్షణ రంగంలో కొనసాగుతూనే సాహిత్యంపై ఆసక్తితో ఇలాంటి సామాజిక సందేశాత్మక కవితలు రచించడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు.

# లారీ డ్రైవర్ ను బెదిరించి రూ.1.20 లక్షల డిమాండ్ చేసిన నిందితుల అరెస్ట్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 28/అక్షరంన్యూస్: విలేకరులమని చెప్పి లారీ డ్రైవర్ ను బె దిరించిరూ.1.20 లక్షలు డిమాండ్ చేసిన నలుగురు వ్య క్తులను అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి డి.ఎస్.పి.ఎస్. శ్రీని వాస్ రావు తెలిపారు. డిఎస్పి తెలిపిన వివరాల ప్రకా రం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మల్లయ్య పల్లి గేటు కు సమీపంలో ఉన్న పోచారం ప్రధాన కాలువ వద్ద సె ప్టెంబర్ 26న రాత్రి 9 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు కారులో వచ్చి వడ్ల లారీని అడ్డుకున్నారు. వ డ్లకు సంబంధించిన పత్రాలను చూపించాలని డ్రైవర్ ను అడిగారు.పత్రాలు చూపించకపోతే 30 వేల చొప్పు న నలుగురికి 1.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని, పో లీసులకు ఫిర్యాదు చేస్తామని డ్రైవర్ ను బెదిరించారు. జరిగిన ఘటనకు సంబంధించి వడ్ల వ్యాపారి చకినాల సురేందర్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డి. ఎస్.పి.ఎస్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో ఎల్లారెడ్డి సిఐ డి రాజారెడ్డి ఎస్సై ఎన్ రాజుల ఆధ్వర్యంలో రెండు ప్ర త్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ద ర్యాప్తులో భాగంగా బాన్సువాడ కు చెందిన నలుగురు నిందితులను గుర్తించి, వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన వ్యాగనర్ కారు, నాలు గు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి వెల్లడిం చారు. వృత్తి పేరుతో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐ డి.రా జారెడ్డి, ఎస్ఐ ఎన్. రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**• ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 28 / అక్షరం న్యూస్ –:

ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు ప్రజావాణి కార్యక్రమం కీలక వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లోనే వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలో సమస్యల పరిష్కారం పొందవచ్చన్నారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయవచ్చని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు:**

పాల్వంచ మండలం బసవతారక కాలనీకి చెందిన బానోతు వీరు నాయక్, సోములగూడెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 62/85లోని 5.31 కుంటల వ్యవసాయ భూమికి విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ఎన్‌ఓసీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. పట్టా లేని కారణంగా ఎన్‌ఓసీ జారీ చేయడం లేదని, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ జాప్యం జరుగుతోందని వివరించారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో, విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.

అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువు గ్రామానికి చెందిన బొక్క అనసూర్య, తన కుమార్తె మొదటి కాన్పు ఆర్థిక సహాయం కోసం జిల్లా కార్మిక శాఖలో దరఖాస్తు చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు క్లెయిమ్ మొత్తం ఖాతాలో జమ కాలేదని తెలిపారు . తనకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన వడ్లనపు లత, డిగ్రీ వరకు చదివిన తనకు అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వయస్సు కొన్ని నెలలు అధికంగా ఉందనే కారణంతో దరఖాస్తును నిరాకరిస్తున్నారని తెలిపారు. తన దరఖాస్తును మరోసారి పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.మణుగూరు మండలం ఆర్లపురం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ, సర్వే నంబర్ 17లోని 1.20 కుంటల భూమి సింగరేణి ఓపెన్‌కాస్ట్ పరిధిలో కోల్పోతున్నానని తెలిపారు. అయితే రికార్డుల్లో 0.24 కుంటల భూమి మాత్రమే నమోదై ఉండగా, మిగిలిన 0.36 కుంటల భూమి రికార్డుల్లో నమోదు కాలేదని తెలిపారు . తన భూమిని రీ–సర్వే చేసి రికార్డులను సరిచేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మణుగూరు తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కవిత, పదో తరగతి వరకు చదువుకున్నానని, తన భర్త గుండెపోటుతో మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. కుటుంబ పోషణకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

# టిపిసిసి మంచిర్యాల జిల్లా ఎస్సీ విభాగం కమిటీ నియామకం

**• -టిపిసిసి ఎస్.సి జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 28/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మంచిర్యాల ఎస్సీ సెల్ జిల్లా విభాగం పూర్తిస్థాయి కమిటీ సోమవారం టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశంతో సోమవారం విడుదల చేసినట్లు జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్ రామ టెంకి పోశం ప్రధాన కార్యదర్శులుగా సోదారి తిరుపతి, మంత్రి గోపికృష్ణ, కొంపెల్లి బానేష్, కోట రవి, మంత్రి సంపత్, నాగుల రాజ్ కుమార్, పుల్లూరి కళ్యాణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా గోశిక ప్రభాకర్, మెరుగు సదానందం, తగరం రాయలింగు, జనగామ తిరుపతి, అలుగుల నాగరాజ్, కార్యదర్శులుగా సోమారపు సామ్యూల్, రావుల తిరుపతి, అల్లూరి స్వామి, కుమ్మరి దేవాజి, ఆసంపల్లి రాజన్న, పాలపుల చంద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధులుగా పొట్ట మధుకర్, సుద్దాల రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జిగా గడ్డం సుమత్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల నియోజకవర్గ వైస్ చైర్మన్ గా దేవి భూమయ్య, ప్రధాన కార్యదర్శిలుగా బొడ్డు కమలాకర్, జంజుపల్లి నర్సింగ్, ఆవునూరు రవి వనపర్తి సూర్య కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దమ్మని సునీల్, జాడి ప్రేమ్ సాగర్, దాముక కరుణాకర్, కొంద్ర రాజకుమార్, బొజ్జ శేఖర్, కార్యదర్శులుగా తోట ప్రణయ్ చొప్పదండి రమేష్, మల్యాల శ్రీనివాస్, న్యాతరి సంతోష్, సురిమిళ్ళ మధుకర్, గజ్జల రాజమల్లు లను నియమించారు.

చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ గా కనకం రాజు, క్యాతనపల్లి ప్రెసిడెంట్ గా నక్క శ్రీనివాస్, మందమర్రి మండలం ప్రెసిడెంట్ గా వేల్పుల శంకర్, జైపూర్ మండల ప్రెసిడెంట్ గా కాసిపేట సతీష్ కుమార్, భీమారం మండల ప్రెసిడెంట్ గా దాసరి ప్రశాంత్, కోటపల్లి ప్రెసిడెంట్ గా చంద్రగిరి శంకరయ్య, చెన్నూరు మండల ప్రెసిడెంట్ గా జనగామ శ్రీనివాస్, చెన్నూరు టౌన్ ప్రెసిడెంట్ గా పెండెల శ్రీకాంత్, బెల్లంపల్లి నియోజకవర్గ వైస్ చైర్మన్ గా పాముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలుగా మాస వెంకటస్వామి, కాంపెల్లి సతీష్, గట్టు బానేశ్, అధికార ప్రతినిధులుగా కాసర్ల యాదగిరి, కార్యదర్శులుగా గోడిసెల మల్లికార్జున్, దుర్గం మహేందర్ లను నియమించారు. బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ గా కంబాల రాజేష్, కాసిపేట మండలం ప్రెసిడెంట్ గా నస్పూరి నర్సింగం, బెల్లంపల్లి మండల ప్రెసిడెంట్ గా డాకూరి సురేష్, తాండూరు మండల ప్రెసిడెంట్ గా కొండగొర్ల అంజి, కన్నెపల్లి మండల ప్రెసిడెంట్ గా దుగుట చంద్రయ్య, వేమనపల్లి మండల ప్రెసిడెంట్ గా దొబ్బల పోచయ్య, నెన్నెల మండల ప్రెసిడెంట్ గా బోరకుంట వెంకటేష్, భీమిని మండల ప్రెసిడెంట్ గా దాగామ వెంకటేష్ లను నియమించారు. వైస్ చైర్మన్ లుగా కొంగల నవీన్, కుంటల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా అడ్లూరి తిరుపతి, చిలక మల్లేష్, మంత్రి రంజిత్, కార్యదర్శులుగా ఆర్నకొండ నరేష్, గజల్ దయాకర్, శాతరాజు రమేష్, చిప్పకుర్తి లచ్చయ్య, కార్యదర్శులుగా లంక భార్గవ్, ఆవునూరి రమేష్ మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా మడిపల్లి స్వామి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ గా సిర్ర దివాకర్, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం దండేపల్లి మండల ప్రెసిడెంట్ గా ఆరేపల్లి రమేష్, లక్షెట్టిపేట మండల ప్రెసిడెంట్ గా లింగంపల్లి వెంకటేశం, హాజీపూర్ మండల ప్రెసిడెంట్ గా జాడి విజయ్, లక్షెట్టిపేట పట్టణ ప్రెసిడెంట్ గా గుత్తికొండ శ్రీధర్, మంచిర్యాల టౌన్ ప్రెసిడెంట్ గా పత్తి తిరుపతి, నస్పూర్ టౌన్ ప్రెసిడెంట్ గా పండుగ శ్రీనివాస్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609